ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-1 26, జనవరి, 2015

ప్రముఖ కార్టూనిస్టు ఆర్.కె.లక్ష్మణ్ మృతి పట్ల ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు సంతాపం వ్యక్తం చేశారు. అధ్బుతమైన సృజనాత్మకతకు సున్నితమైన హాస్యం జోడించి ఆర్.కె.లక్ష్మణ్ వేసిన కార్టూన్లు సామాన్యుల మనోభావాలను వ్యక్తీకరించేవని ముఖ్యమంత్రి అన్నారు. యూనివర్సిటీలు ఇచ్చే డాక్టరేట్ల నుంచి మొదలుకుని భారత ప్రభుత్వం ఇచ్చే పద్మ అవార్డుల వరకు అనేక గౌరవాలు దక్కించుకున్న అరుదైన వ్యక్తి అని ముఖ్యమంత్రి అన్నారు. ఆర్.కె.లక్ష్మణ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

---------------------------------------------------

సిపిఆర్ఓ టు సిఎం